క్లుప్తంగా

సీఐని కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు



సీఐ రాంబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న దుంపా చెంచిరెడ్డి, కార్పొరేటర్లు

చీమకుర్తి: ఒంగోలు తాలూకా సీఐ రాంబాబును వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని పేర్నమిట్ట కార్పొరేటర్లు తేళ్ల చంద్రశేఖర్, నూకతోటి ఈశ్వర రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

యాదవ్ మహాసభ జిల్లా ప్రెసిడెంట్‌గా రమణ



వెంకట రమణ యాదవ్

చీమకుర్తి: భారతీయ యాదవ్ మహాసభ జిల్లా ప్రెసిడెంట్‌గా చీమకుర్తికి చెందిన టీ వెంకటరమణ యాదవ్‌ను నియమించినట్లు శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు అప్పరాజు యాదవ్ తనను నియమించినట్లు చెప్పారు. ఈ పదవి రెండు సంవత్సరాలు ఉంటుందన్నారు. భారతీయ యాదవ్ మహాసభకు సేవ చేసే అదృష్టం తనకు వచ్చినందుకు వెంకట రమణ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ బ్యాట్ అందిస్తున్న సర్పంచ్ రమణమ్మ

చీమకుర్తి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని ఆర్.ఎల్.పురం గ్రామంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను స్థానిక సర్పంచ్ పుల్లగూర రమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అహరోను శనివారం ప్రారంభించారు. ఈ నెల 14న అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి, డ్రెస్ కోడ్‌ను సర్పంచ్ రమణమ్మ అందిస్తుండగా, రెండో బహుమతిని ఎంపీటీసీ అహరోను అందించనున్నట్లు తెలిపారు. క్రికెట్ బ్యాట్‌లను పమిడి నరసింహరావు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కడియం శేషు, బాల్స్‌ను మద్దాలి సుబ్రహ్మణ్యం అందిస్తున్నట్లు వారు తెలిపారు.

'అంబేడ్కరిస్ట్‌గా నా జీవన యానం' ఆవిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న కవులు,రచయితలు

ఒంగోలు టౌన్: అంబేడ్కర్ మార్గంలో పయనించాలనుకునే వారికి అంబేడ్కరిస్ట్‌గా నా జీవన యానం పుస్తకం ఎంతో దోహదపడుతుందని యోగి వేమన యూనవర్సిటీ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య అన్నారు.స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర నాయకుడు కోటి జేమ్స్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేడ్కర్ జీవితాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం వర్తమాన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి ఉందని స్పష్టం చేశారు. సభలో కవులు ఎజ్రా శాస్త్రి రవికుమార్, సుధాకర్, పాలడుగు విజేంద్ర బహుజన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి గంగమ్మ తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తి

కురిచేడు: మండలంలోని గంగదొనకొండ గంగాభవాని అమ్మవారి తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం జరగనున్న తిరునాళ్లకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. భక్తుల సౌకర్యార్థం అన్నదానం, తాగునీరు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మూడు విద్యుత్ ప్రభలు నిర్మించి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

బ్రహ్మోత్సవాలకు కంభం వాసికి ఆహ్వానం

కంభం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు మార్టిన్ లూథర్‌కు ఈ నెల 9, 10వ తేదీల్లో తిరుపతిలోని మహతీ ఆడిటోరియంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందింది. బ్రహ్మోత్సవాలను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా 48 గంటలు నిరాటంకంగా దాదాపు 1500 మంది కవులు, కళాకారులు పాల్గొననున్నారు. ఆహ్వానం అందుకున్న ఉపాధ్యాయుడిని ఎంఈఓ మాల్యాద్రి, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగన్'



కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అప్పారావు, ఎంపీపీ వాకా అరుణ, నాయకులు



గుడిమెళ్లలో స్టిక్కర్ అంటిస్తున్న రాయపాటి అంకయ్య



ఈతముక్కలలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న నాయకులు

● కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ఎంపీపీ వాకా అరుణ

మద్దిపాడు: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ గృహసారథులు, గ్రామ కన్వీనర్లు ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామంలో కార్యక్రమం విజయవంతమయ్యేలా పార్టీ నాయకులను ప్రోత్సహిస్తున్నారు. మండలంలోని అన్నంగి గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పలువురితో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా లబ్ధిదారులకు అందుతుండటంతో వారంతా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. పలు పథకాల ద్వారా ఒక్కొక్క ఇంటికి లక్ష రూపాయల నుంచి గరిష్టంగా ఐదున్నర లక్షల రూపాయల వరకూ అందాయని, మళ్లీ సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రావాలని పలువురు లబ్ధిదారులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తేళ్ల భాగ్యలక్ష్మిపుల్లారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు నర్రా సురేష్, ఎంపీటీసీ, సచివాలయ కన్వీనర్ రాయపాటి రమేష్, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, ఎంపీటీసీలు పైనం ప్రభాకర్, బొమ్మల దాసు, సర్పంచ్‌లు నారా సుబ్బారెడ్డి, బొమ్మల రామాంజనేయులు, అన్నంగి సర్పంచ్ పల్లపాటి లోకేశ్వరి అన్వేష్, కొప్పోలు ఆంజనేయులు, ఉన్నం కామేశ్వరరావు, కోడూరి అంజయ్య, శ్రీకాంత్, అన్నంగి సచివాలయ కన్వీనర్ కిషోర్, వైఎస్సార్ సీపీ నాయకులు రాయపాటి వెంకట సుబ్బయ్య, బోడపాటి కోటేశ్వరరావు, రాయపాటి వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కొత్తపట్నం: రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆళ్ల రవీంద్రారెడ్డి అన్నారు. మండలంలోని ఈతముక్కల, అల్లూరు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యకమాన్ని నిర్వహించారు. ఈతముక్కల్లో ఆళ్ల రవీంద్రారెడ్డి, అల్లూరులో సీనియర్ నాయకుడు వీరేపల్లి రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి జగనన్న పాలన వచ్చిన తరువాత ఆ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరింది, ఎన్ని రకాలు సంక్షేమ పథకాలు వచ్చాయో కుటుంబసభ్యులకు వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం ఎలా దోచుకుంది, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు నేరుగా మీకు ఎలా చేరుతున్నాయో బేరీజు వేసుకోవాలని వివరించారు. మీకు మంచి జరిగిందంటే, మీ కుటుంబం ఆర్థికంగా ఎదిగిందంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిను ఆశీర్వదించాలని కోరారు. జగనన్న పాలను అభిప్రాయాలను తీసుకుని ఆ కుటుంబసభ్యులతో జగనన్నే మా నమ్మకం అనే టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయించారు. కుటుంబసభ్యుల అమోదంతో ఇంటికి స్టిక్కర్‌ను అంటించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు బాజీ, సుబ్బారావు, బందారు బందారు వెంకటసుబ్బారావు, అడిగోపుల లక్ష్మీ నారాయణ, బాజీ పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: మండలంలోని ముక్తినూతలపాడు, గుడిమెళ్ల గ్రామాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రాయపాటి అంకయ్య ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏమేరకు మేలు జరిగిందో వివరించారు. వైఎస్సార్ సీపీ చేపట్టిన పథకాలు సంపూర్ణంగా విజయవంతం కావాలంటే జగనన్నకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ పకడ్బందీగా చేయండి

● జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ



వలేటివారిపాలెం ఇటుక బట్టీల వివరాలు తెలుసుకుంటున్న డీఐఓ డాక్టర్ పద్మజ

ఒంగోలు రూరల్: వ్యాక్సిన్ క్రమం తప్పకుండా వేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ అన్నారు. మండలంలోని గ్రామాల్లో, ఇటుక బట్టీ కర్మాగారాల్లో డీఐఓ డాక్టర్ పద్మజ, మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్ వాణితో కలిసి పరిశీలించారు. తొలుత వలేటివారిపాలెంలో ఇటుక బట్టీల పనికి వచ్చిన చిన్నారులు, గర్భిణులు, బాలింతల వివరాలను పరిశీలించారు. వ్యాక్సినేషన్ పక్కాగా ఉండటంతో డాక్టర్ ఎస్ వాణి, హెచ్ఎస్ అజితా, ఏఎన్ఎంలను అభినందించారు. అనంతరం చేజర్లలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో చిన్నారులు, గర్భిణులకు ఏఏ నెలల్లో వ్యాక్సిన్ వేసింది అడిగి తెలుసుకున్నారు.

నాగులమీరా స్వామికి పూజలు



పెద్దారవీడులో ముజావరులు ఊరేగిస్తున్న పీరు, జెండాలు

పెద్దారవీడు: నాగులమీరాస్వామి ఉరుసును మూడు రోజుల పాటు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మకాణంలో కొలువుదీరిన పీరుకు ముజావరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం అర్ధరాత్రి పూనకం వచ్చిన ముజావరులు పీరును ఎత్తుకుని ఆలయం ప్రాంగణంలో కొద్దిసేపు తిప్పుతూ కలకండను భక్తులకు పంచి పెట్టారు. ఆ సమయంలో కలకండ కోసం భక్తులు పోటీ పడతారు. పీరు వెంట మొక్కుబడులు ఉన్న భక్తులు జెండాలు ఎత్తుకుని తప్పెట్ల, మేళాలతో పురవీధుల్లో ఊరేగింపుగా ఊరి చివర ఉన్న దర్గా వద్దకు చేరుకుంటారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని వెండి గొడుగులు, నగదు సమర్పించారు. పీరు ఇంటి ముందుకు రాగానే మహిళలు నీటి బిందెతో వారుపోసి బోరుగులను నైవేద్యంగా చెల్లిస్తారు. శనివారం కనుమ పండగ నిర్వహించారు. సాయంత్రం గ్రామస్తుచే కోలాటం ప్రదర్శించారు.

నాయీ బ్రాహ్మణ సంఘ వివాహ పరిచయ వేదిక

ఒంగోలు టౌన్: పరిచయం మాది, నిర్ణయం మీది అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో నాయీ బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికలను ఏర్పాటు చేస్తున్నామని నాయీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్దవటపు యానాదయ్య తెలిపారు. స్థానిక పద్మావతి ఫంక్షన్ హాలులో శనివారం పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయీ బ్రహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరిచయ వేదిక ద్వారా సంఘంలోని అన్ని కులాల వారికి ఉచితంగా వివాహాలు చేయడం తద్వారా కుటుంబాల అభివృద్ధికి తోడ్పడుతున్నామని చెప్పారు. భవిష్యత్‌లో దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరించే అవసరముందని భావిస్తున్నా న్నారు. కార్యక్రమంలో వినుకొండ సుబ్రహ్మణ్యం, గుంటుపల్లి నాగేశ్వరరావు, ధన్వంతరి, కనకారావు, సుధాకర్,వల్లూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి తిరునాళ్ల



పూజలందుకుంటున్న అభయాంజనేయ స్వామి మూలవిరాట్



టెంకాయలు కొడుతున్న భక్తులు

నిర్మాపురం (మద్దిపూడి): మండలంలోని వల్లాయపాలెం పంచాయతీ నిర్మాపురం గ్రామ పరిధిలో వేంచేసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి తిరునాళ్ల శనివారం ఘనంగా జరిగింది. ఫాల్గుణ బహుళ పౌర్ణమి రోజైన శనివారం నాడు ఆలయ అర్చకులు బరూరి సుబ్రహ్మణ్యశర్మ, వడ్డెమాని శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో స్వాములవారిని పండ్లు, పత్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. దాదాపు 5 వేల మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, టీడీపీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. స్వాములవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఎస్ఐ పి. అంకమ్మరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు

10 వాహనాలు సీజ్

సింగరాయకొండ: వాహనాల తనిఖీల్లో భాగంగా శనివారం జాతీయరహదారిపై సింగరాయకొండ, టంగుటూరు, ఒంగోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో 10 వాహనాలను సీజ్ చేసి 70 వేల రూపాయలు జరిమానా విధించారు. ఈమేరకు ఒంగోలు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఎల్. సురేంద్రప్రసాద్ వివరాలు వెల్లడించారు. కానిస్టేబుల్స్ ఏ. నాగరాజు, ఎస్. రమేష్ బాబు పాల్గొన్నారు.

జనం మది నిండా జగన్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



కన్వీనర్లు, గృహ సారథులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా

పామూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందజేసిన సంక్షేమ పథకాలతో జనం మది నిండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక ఆరె మరాఠీ వీధిలో శనివారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ పథకాలు పేదలకు అందే విధానం, వలంటరీ వ్యవస్థ, వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకి అండగా నిలుస్తారనే అంశాలపై ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ వెళ్లి అడిగారు. టీడీపీ ప్రభుత్వం కంటే జగనన్న పాలనలోనే మాకు పథకాలు సక్రమంగా అందుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో జగనన్నకు అండగా ఉంటామని ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా వారికి బుక్‌లెట్లు అందజేశారు. తొలుత కార్యక్రమ విజయవంతంపై ఎమ్మెల్యే సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ షేక్.రషీద్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, మంచికంటి మధు, జగదాబి సునీల్, గుర్రం వెంకటేశ్వర్లు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, చెనికల శ్రీను, చల్లా శివయ్య, శివాజీ, షేక్.నాయబ్‌రసూల్, నీరుకట్టు రసూల్ ఎంఏటీ నాయబ, బారాషరీఫ్, బాలబ్రహ్మాచారి, పబ్బతి సూరి, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, రేగులగడ్డ నాగరాజు, చప్పిడి అజయ్, సుభాషిణి, పద్మ, దేవనబోయిన సుబ్బయ్య పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని మొగళ్లూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ శనివారం ప్రారంభించారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ఐదు ప్రశ్నలను లబ్ధిదారులకు చదివి వినిపించారు. వారి అభిప్రాయాలను నమోదు చేశారు. సీఎం జగన్ పాలనపై సంతోషం వ్యక్తం చేయడంతో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సహకరిస్తున్నారా? ఇంకా ఏవైనా మార్పులు కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ టి దేవసహాయం, నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు టి.సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు పి.స్వప్న, డి.జనార్దన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలికె నారాయణ, యెలికె రమణయ్య, కె. వెంకట్రామయ్య, టి.నాని, మేడం ఆదిరెడ్డి, మోపూరి కోటేశ్వరరావు, ఆవుల నారాయణ రెడ్డి, గూడూరి అనీల్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

సీఎస్‌పురం(పీసీపల్లి): ప్రజల ఇంటి దగ్గరకే పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనను చూసి జనం జగనన్నే మా భవిష్యత్ అంటున్నారని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిగారి కొత్తపల్లి ఎస్సీకాలనీలో జగనన్నే మా భవిష్యత్, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లిన బుర్రా లబ్ధిదారులను ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరాతీశారు. అన్ని పథకాలు సక్రమంగా అందుతున్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా మాకు ప్రభుత్వ పథకాలు రాలేదని చెప్పిన వారు కనిపించడం లేదన్నారు. పైసా ఖర్చు లేకుండా తమకు పథకాలు అందుతున్నాయని చెబుతున్నారన్నారు. పథకాల పంపిణీలో ఎటువంటి రాజకీయ జోక్యం, అవినీతికి అస్కారం లేదని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎంతగా విసిగిపోయారో తెలియజేస్తూ గత చంద్రబాబు పాలన, ప్రస్తుత వైఎస్ జగన్ పాలనకు వ్యత్యాసాలను ప్రజలకు వివరిస్తూ ఉన్న కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కరపత్రంలోని ఐదు ప్రశ్నలకు ప్రజల నుంచి సమాధానాలు తీసుకున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

కల్వర్టుకు శంఖుస్థాపన

ఆర్‌కేపల్లి ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే బుర్రా శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి మౌలిక సదుపాయాల కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు అటేలయ్య, సర్పంచ్ బుజ్జి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, శ్రీను, నాగేశ్వరరావు, మోరం మాలకొండయ్య, స్వతంత్రరాజు, చల్లా రాఘవులు, పందిళ్లయలయ్య, మాసంత రాజు, శేఖర్‌రెడ్డి, గృహ సారథులు పాల్గొన్నారు.



సీఎస్‌పురం: ఇంటికి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను అంటిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: పట్టణంలోని పలు వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జోరుగా సాగుతుంది. పట్టణంలోని 20,13 వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో జేసీఎస్ సచివాలయ టౌన్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పసుపులేటి దీప, సయ్యద్ రిజ్వాన ఖాలక్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమం- అభివృద్ధి ప్రతి ఇంటిలో వివరించేందుకే జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం అని అన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలన్నదే కార్యక్రమ లక్ష్యంగా తెలిపారు. జగనన్న పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు కృష్ణ, తొగురు పిచ్చయ్య, కంటు గురవయ్య, సంగరాజు సాయి మనోజ్, ఎస్‌డీ నూర్, నాగరాజు, సయ్యద్ నాయబా, కొండయ్య, మోహన్, అరుణోదర్, ఖాదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు. టౌణంలోని 7వ వార్డు కొత్తూరులో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, కౌన్సిలర్ తమ్మినేని సుజాత, శ్రీహరిరెడ్డి, దశరధరామిరెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, తమ్మినేని మణి, కేవీరెడ్డి, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. 12వ వార్డులో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి చింతంగుంట సాల్మన్, కన్వీనర్ సీహెచ్ కిషోర్, గృహ సారథులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

కురిచేడు: స్థానిక దర్శి రోడ్డులోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య హోమం చేశారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అన్నదానం చేశారు. భక్తులు ఉదయం నుంచి ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరి స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రికి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



స్వామికి పూజలు చేస్తున్న భక్తులు